**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.15-05-2018.**

# డ్రంక్ & డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా ఐ.పి.ఎస్ గారి పర్యవేక్షణలో విజయవాడ నగరంలోని వివిధ కూడళ్ళ నందు ట్రాఫిక్ పోలీసు అధికారులు మరియు సిబ్బంది డ్రంక్ & డ్రైవ్‌ను నిర్వహిస్తున్న విషయం విధితమే. మద్యం సేవించి మరియు నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడుపు వారిపై కఠిన చర్యలు తీసుకొని రోడ్లను ప్రమాద రహిత మరియు సురక్షిత ప్రయాణానికి అనువుగా మార్చడానికి ప్రయత్నిస్తున్నాము.

ఈ నేపథ్యంలో మద్యం సేవించి వాహనాలను నడుపుతున్న వాహన చోదకులను ఆపి మోటారు వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడంతో పాటు ఆయా వాహనాలను సీజ్ చేయడం, అనంతరం వారికి మద్యం సేవించి వాహనాలు నడుపడం వలన కలిగే అనార్థాలను వివరిస్తూ ట్రాఫిక్ పోలీసు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ది.13.05.2018న మద్యం సేవించి ఆటోలు నడుపుతూ పట్టుబడిన 18 మంది ఆటో డ్రైవర్లకు ది.15.5.18న బందర్‌రోడ్డు లోని వ్యాస్ కాంప్లెక్స్ నందు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లతో పాటు విజయవాడ నగరంలో ఉన్న వివిధ ఆటో సంఘాల నాయకులు హాజరవడం జరిగింది.

2017 సం॥లో మొత్తం 5498 కేసులను మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వ్యక్తులపై నమోదు చేయడం జరిగింది. వీరిలో 231 మంది వ్యక్తులకు న్యాయస్థానం జైలు శిక్ష విధించడం జరిగింది. అలాగే 69,91,700/-లను జరిమానా విధించడం జరిగింది. మద్యం సేవించి పట్టుబడిన 5498 మంది 307 మంది ఆటో డ్రైవర్లు కాగా, వీరిలో 32 మందికి జైలు శిక్ష మరియు వారి వద్ద నుండి రూ.5,32,500/-ల జరిమానా న్యాయస్థానం విధించడం జరిగింది.

2018 సం॥లో ఇప్పటి వరకు మొత్తం 2066 కేసులను మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వ్యక్తులపై నమోదు చేయడం జరిగింది. వీరిలో 120 మంది వ్యక్తులకు న్యాయస్థానం జైలు శిక్ష విధించడం జరిగింది. అలాగే 29,53,000/-లను జరిమానా విధించడం జరిగింది. మద్యం సేవించి పట్టుబడిన 2066 మందిలో 164 మంది ఆటో డ్రైవర్లు కాగా, వీరిలో 17 మందికి జైలు శిక్ష మరియు వారి వద్ద నుండి రూ.2,80,000/-ల జరిమానా న్యాయస్థానం విధించడం జరిగింది.

బందర్‌రోడ్డులోని శ్రీ కె.ఎస్.వ్యాస్ కాంప్లెక్స్ నందు ది.15.05.2018న నిర్వహించిన కౌన్సిలింగ్ కార్యక్రమంలో మద్యం సేవించి ఆటోలు నడుపడం వలన కలిగే అనార్థాల గురించి వివరించి అవగాహన కలిగించడం జరిగింది. ఈ సందర్భంగా మద్యం సేవించి పలుమార్లు వాహనం నడిపి పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేయు నిమిత్తం ఆర్.టి.ఏ శాఖ అధికారులకు సిఫారస్సు చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది.

*(మిగతా 2వ పేజీలో ...)*

ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్ ట్రాఫిక్ డి.సి.పి శ్రీ టి.రామప్రసాదరావు గారు, ట్రాఫిక్ ఏ.డి.సి.పి. శ్రీ నాగరాజు గారు, ట్రాఫిక్–1 ఏ.సి.పి శ్రీ మురళీకృష్ణ గారు, ట్రాఫిక్–2 ఏ.సి.పి శ్రీ డి.శ్రావణ్ కుమార్ గారు, ట్రాఫిక్–3 ఏ.సి.పి శ్రీ రమేష్ గారు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, సిబ్బంది మరియు వివిధ ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

**<u>ఆటో డ్రైవర్లు నిబద్ధతతో వ్యవహరించాలి :</u>**

**పోలీస్ కమీషనర్ -**

ఆటోల్లో ప్రయాణించే మహిళలు, చిన్న పిల్లలు మరియు వృద్దులు ఇబ్బందులు పడకుండా ఆటో డ్రైవర్లు నిబద్దతో వ్యవహరించాలని, ప్రయాణీకుల భద్రతను ఆటోడ్రైవర్లు భాద్యతగా భావించి, నిబద్దతతో ప్రయాణీకులను వారివారి గమ్యస్థానాలకు క్షేమంగా చేరవేయాలని పోలీస్ కమీషనర్ గారు తెలియజేశారు. అలాగే మద్యం మత్తులో వాహనాలు నడుపడం వలన ప్రమాదాలు సంభవించే అవకాశాలు అధికంగా ఉంటాయని, ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతే ఆసరాగా ఉంటారని కోరుకునే ఆ కుటుంభ సభ్యులు పడే భాదను ఒక క్షణం ఆలోచించాలని పోలీస్ కమీషనర్ గారు తెలియజేయడం జరిగింది. ఇటీవల కాలంలో మధ్యపానం సేవించి వాహనాలు నడిపే వారి వలన ఎంతో మంది రోడ్డు ప్రమాదాలకు గురై దుర్మరణం పొందగా మరియు చాలా మంది క్షతగాత్రులు అయ్యారని, ఈ ప్రమాదాల వలన ఎన్నో కుటుంబాలు ఆసరాను కోల్పోయారని పోలీస్ కమీషనర్ గారు పేర్కొన్నారు. అలాగే విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉన్న వివిధ ఆటో యూనియన్‌ల నాయకులు దీనిపై దృష్టి సారించి కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మద్యం సేవించి ఆటోలు నడిపే డ్రైవర్లకు అవగాహన కలిగించి వారిలో క్రమశిక్షణ తీసుకురావాలన్నారు.

-- xx --